


# మనుషులుగా బతకొచ్చు

– షణ్ముఖశ్రీ

వేదాధ్యయనం చేస్తూ పౌరోహిత్యంలో తండ్రి పురుషోత్తమ శాస్త్రికి సహకరిస్తూ కాలగమనాన్ని తిలకిస్తూ జీవన విధానాన్ని చూసుకుంటున్న రామశాస్త్రికి ఉపనయనం అయిన నాటి నుంచీ జీవితాంతం బ్రహ్మచారిలానే ఉండాల్లన్న తపన ఉంది. ఇరవై ఏళ్ళ వయసులో మిసమిసలాడే మీసంతో, పంచెకట్టు, పై ఉత్తరీయంతో విభూతిరేఖలు, శిఖాయజ్ఞోపవీతములతో, ఎర్రని ఛాయతో, కుర్ర మనసుతో, తన పని తాను చేసుకుపోవడం తప్ప ఇతరుల విషయాల్లో జోక్యంగానీ, అనవసర ప్రసంగాలు చేయడంగానీ ఎరుగడు. అందువలన అతనికి పెద్దల పరిచయాలుగానీ, పెద్దపెద్ద వ్యవహారాలుగానీ ఏమీ లేవు. తండ్రి చాటు బిడ్డ లాగానే వ్యవహరిస్తున్నాడు. మితభాషి, హితవాది.

ఆనాడు శుక్రవారం. ఆ సాయంత్రం పురుషోత్తమశాస్త్రి కుటుంబమూ, మరికొన్ని శాస్త్రీయమైన కుటుంబాలూ కలిసి

అరుణాచలేశ్వరము నుంచీ, రామేశ్వరమాదిగా గల పుణ్యక్షేత్రాల దర్శనార్థం ప్రయాణమవుతున్నాయి. అందువలన ఆనాటి ఉదయం రామశాస్త్రి సామాను సర్దే పనిలో ఉన్నాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఆ సాయంత్రం ఐదు గంటలకు ఏర్పాటు చేసుకున్న రెండు వ్యానులలో వాళ్ళు బయలుదేరాల్సి ఉంది.

"రామయ్యా! పూజా సామానూ, పెద్ద ఇత్తడి చెంబు, నా నాలుగు పంచెలూ ఉన్న ఈ సంచిని మాత్రం మర్చిపోకుండా నీ దగ్గరే ఉంచుకో! జాగ్రత్త. ప్రయాణాల్లో ఏవీ లేకపోయినా ఇవి మాత్రం మనకు తప్పనిసరి గదా!" అంటూ ఓ సంచినీ రామశాస్త్రికి ఇస్తూ హెచ్చరించారు పురుషోత్తమ శాస్త్రి గారు.

"అలాగేనండీ!" అంటూ అందుకున్నాడు రామశాస్త్రి దానిని సర్దే సామాను దగ్గర భద్రపరుస్తూ.

"నేను పెద్ద చౌదరి గారింట్లో సత్యనారాయణ వ్రతం చేయించి వస్తాను. అన్నట్లు, ఈ సాయంత్రం శుక్రవారం పూజలకు నువ్వు వెళ్ళేందుకు వీలు లేదాయె. ఎవర్ని ఏర్పాటు చేశావ్?" అని అడిగారు పురుషోత్తమ శాస్త్రిగారు.

"రేపల్లె బాబాయి కొడుకు చిన్నాయికి చెప్పాలే!" అన్నాడు రామశాస్త్రి.

"సరే! సరే!" అంటూ వీధిలోకి వెళ్ళారు పొడుంకాయను బయటకు తీసుకుంటూ.


"ఒరే రామయ్యా! ఊరెళ్ళే దాకా సామాను సర్దడమేనా? కాస్త ఫలహారం చేద్దువుగాని రారా!" తల్లి వెంకాయమ్మ గారు లోపల్నుంచి కేకవేశారు.

మారుమాట్లాడకుండా వీధి తలుపేసి లోపలికెళ్ళాడు రామశాస్త్రి.

కొద్ది క్షణాల అనంతరం తలుపు తడుతున్న శబ్దం అయింది.

## రజనీకాంత్‌ను డైరెక్ట్ చేయనున్న తేజ?

తెలుగు సినీరంగంలో పాతుకుపోయిన దర్శకుడు తేజ తమిళ సినిమా రారాజు రజనీకాంత్ నటించనున్న ఓ ద్విభాషా చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు చెన్నై వర్గాల భోగట్టా. రెమ్యూనరేషన్ కూడా ఖరారైందని అంటున్నారు. త్వరలో చిరంజీవి సినిమాకు కూడా తేజ దర్శకత్వం వహిస్తాడని టాలీవుడ్ సమాచారం. ప్రస్తుతం యావరేజ్‌గా నడుస్తున్న 'నిజం' చిత్రాన్ని తమిళంలో విక్రమ్ హీరోగా తేజ రీమేక్ చేసే ప్రయత్నంలో తలమునకలై ఉన్నాడు. ఇంతకీ రజనీకాంత్ తేజ దర్శకత్వంలో నటిస్తాడా లేదా అన్నది ఇటు టాలీవుడ్‌లోనూ, అటు కోలీవుడ్‌లోనూ చర్చాంశనీయమైంది.



పమిటి కొంగు నిండా కప్పుకుని వెంకాయమ్మ గారొచ్చి తలుపు తీశారు. మడి కట్టుకున్నందున ఓ పక్కగా నిల్చున్నారు.

"మీ అబ్బాయిగారు ఉన్నారా?" వచ్చినతను లోపలికి వస్తూ అడిగాడు.

"ఉన్నాడు. కూర్చోండి. దాహం తీసుకుంటారా?" అంటూ కుర్చీ చూపించింది.

అతని వాలకం చూస్తుంటే వెంటనే వెళ్ళిపోయేవాడిలా ఉన్నాడు. ముప్పయ్యేళ్ళుంటాయేమో!

"అవసరం లేదండీ! అతన్ని పిలవండి" అంటూ కూర్చోకుండానే ఆదుర్దాగా అడిగాడు.

ఇంతలో రామశాస్త్రి చెయ్యి తుడుచుకుంటూ బయటకు వచ్చాడు. వెంటనే వెంకాయమ్మగారు లోపలికెళ్ళారు.

"ఒక పర్యాయం, మీ నాన్నగారు మా చిత్రం తాలూకు పాటల రికార్డింగప్పుడు పూజ చేశారు. ఇప్పుడు దాని తాలూకు షూటింగ్ ఆరంభం. మీ ఇంటికే వస్తూండగా దారిలో మీ నాన్నగారు కనిపించి, తాను వేరే పని మీద వెళ్తున్నట్లుగా చెప్పి, మిమ్మల్ని తీసుకెళ్ళమని చెప్పారు. మిమ్మల్ని రెండు గంటలకల్లా కారులో ఇంటి దగ్గర తెచ్చి దించుతాను. కాదనకుండా మీరు అర్జెంటుగా బయలుదేరాలి. ఇప్పటికే బాగా లేటయింది" అంటూ తొందర చేశాడతను.

"మా నాన్నగారు చెప్పిన తరువాత రాకుండా ఎలా ఉంటాను. పదండి. అమ్మా! తలుపేసుకో నేను రెండు గంటలకు వస్తాను" అని చెబుతూ తన సహజ అలంకారాలతో అతనితో వెళ్ళి బయట ఆగి వున్న అంబాసిడర్ కారు ఎక్కాడు రామశాస్త్రి.

* * *

ఆ కారు ఓ గంటన్నర ప్రయాణించి అక్కడక్కడా ఏర్పడ్డ ట్రాఫిక్ జామ్‌తో అలసిపోయి షూటింగ్ స్పాట్‌కు చేరింది. ఊరు దాటి మరో ఊరు ఆరంభంలో వుందా స్పాట్. అక్కడకు సిటీ బస్సుల వసతి కూడా చాలా తక్కువగా ఉంది.

కారు దిగుతుండగానే శాస్త్రినీ, ఆ ప్రొడక్షన్ మేనేజర్‌ని చూసిన నిర్మాతగారు పొలాల్లో పనిచేయడానికి వచ్చిన పనివాళ్ళను క్రూరంగా చూస్తూ "ఏంట్రా! మీ ఒళ్ళేమైనా తీటగా ఉందట్రా నాయాళ్ళారా! ఇప్పుడెంతైందిరా టైమ్?" అని తిడుతున్నట్లుగా చూసి "ఆ! ఆ! పదండి! పదండి" అన్నాడు వాళ్ళను.

రామశాస్త్రిని తీసుకొచ్చిన ఆ ప్రొడక్షన్ మేనేజర్ తన అలవాటు ప్రకారం ఈ రామశాస్త్రిని అందరూ టిఫిన్ చేస్తున్న వైపు చూపించాడు.

## ఇంటింటి చిట్కాలు

* వెనిగర్, ఉప్పు కలిపిన నీటిని చల్లితే బొద్దింకలు, దోమలు, చీమలు వంటి క్రిమి కీటకాలు గ్యాస్ స్టవ్‌పై చేరకుండా ఉంటాయి.
* వెండి నగలు లేదా సామాన్లు తళతళా మెరుస్తూ ఉండాలంటే ఒక పెద్ద గిన్నెలో అల్యూమినియం ఫాయిల్ వేసి దానిలో వెండి సామాన్లు ఉంచి పైన ఒక టీస్పూన్ బేకింగ్ పౌడర్‌ను వేడినీళ్ళు పోసి పదినిమిషాల తరువాత పొడిగుడ్డతో తుడిచినట్లయితే వెండి సామాన్లు కొత్త వాటిలా మెరుస్తాయి.
* చిగుళ్ళ వాపు నుంచి వెంటనే విముక్తి పొందాలంటే దూదిని వెనిల్లా ఎసెన్స్‌లో ముంచి వాపు ఉన్న చోట అద్ది కొంచెం సేపు ఉంచినట్లయితే వెంటనే ఉపశమనం లభిస్తుంది.
* ఫ్రిజ్ నుంచి దుర్గంధం వెలువడుతుంటే దూదిపై రెండు చుక్కల రోజ్ ఎసెన్స్‌ను చల్లి సాసర్‌లో ఉంచి ఆ సాసర్‌ను ఫ్రిజ్‌లో ఉంచితే ఫలితం ఉంటుంది.
* మష్రూమ్స్ ఉడుకుతున్నప్పుడు నల్ల రంగుకు మారకుండా ఉండాలంటే రెండు టీస్పూన్ల వేడిపాలు పోసి ఉడికించాలి.

అక్కడ ఏడెనిమిది కుర్చీలున్నాయి. ముగ్గురు ఆడవాళ్ళూ, నలుగురు మొగవాళ్ళూ ప్లేట్లు చేతిలో పుచ్చుకుని, ఇడ్లీ, వడ, పొంగల్, సాంబార్‌లతో కలగాపులగం చేసి తింటున్నారు. తిన్నవాళ్ళు ఆ పక్కనే చేతులు కడుగుతున్నారు.

"నీదేం వేషంరా?" అంటూ ఒకతను చేతులు కడుక్కుంటున్నతన్ని అడిగాడు.

"ఇంతవరకూ తెలీదురా! గళ్ళచొక్కా, తెల్ల పంచె తెచ్చుకోమన్నారు" చెప్పాడతను.

"ఏం వేషాలో ఏంటో చివరి క్షణం దాకా చెప్పి చావరు" విసుగ్గా అన్నాడతను.

"నాది మటుకు భలే గమ్మత్తయిన వేషంలే. వ్యాంప్ రోలూ కాదూ, వైఫ్ రోలూ కాదు" అంటూ వయ్యారంగా నడ్డి తిప్పుతూ లేచిందో కుర్రది.

"నాదెప్పుడూ ఆ రోలే! బావల్ని లోపలికి పిలవడం, మరదళ్ళను వాళ్ళ వెంట తరమడం, తలుపేయడం" అంది మరో నడి వయస్కురాలు కిళ్ళీ నములుతూ.

"మీ అందరికన్నా నాదే పెద్ద రోలు. కలెక్టర్ వేషం" అన్నాడు మరో నడి వయస్కుడు. ఒడ్డూ, పొడుగ్గా ఉన్నాడు.

"టిఫిన్ చేసి ఇక్కడే ఉండండి. నేను ఇప్పుడే వచ్చి పిల్చుకెళ్తాను" అన్నాడు ప్రొడక్షన్ మేనేజర్. వాళ్ళ సంభాషణ వింటున్న రామశాస్త్రితో.

"అవసరం లేదండీ! నా పనేదో త్వరగా పూర్తిచేసి నన్ను తిరిగి ఇంటి దగ్గర దిగబెట్టండి చాలు" అన్నాడు రామశాస్త్రి.

"సరే పదండి!" అంటూ రామశాస్త్రిని గ్రీన్ రూమ్‌లోకి తీసుకెళ్ళాడు.

ఇటువంటి వాతావరణాన్ని ఎప్పుడూ ఇంతకుముందు చూసి ఉండనందున అతనికి అంతా అదో రకమైన గమ్మత్తుగా అనిపించింది. బహుశా ఆ రూమ్‌లోనే పూజ చేయాల్సి ఉంటుందేమోనని అనుకుంటూ అడుగు పెట్టాడు రామశాస్త్రి. అక్కడ రెండు అద్దాలూ, రెండు కుర్చీలూ ఉన్నాయి. ఓ బల్ల కూడా వుంది. హెయిర్ కటింగ్ సెలూన్‌లా అనిపించిందతనికి.

"ఆ కుర్చీలో కూర్చోండి!" అన్నాడు ప్రొడక్షన్ మేనేజర్. తన పట్ల అతను అమిత భక్తి భావమూ, ఆదరణా చూపిస్తున్నందుకు రామశాస్త్రి లోలోన ముచ్చటపడుతూ, తన తండ్రిగారు పంపించారంటే ఎంతో గొప్ప వ్యవహారమే అయ్యుంటుందనుకుంటూ ఆ కుర్చీలో కూర్చున్నాడు. "వీరికి మేకప్ వేయండి!" అంటూ అక్కడున్న మేకప్ ఆర్టిస్టుని పురమాయించాడు ఆ ప్రొడక్షన్ మేనేజర్.

"మేకప్పా!" ఒక్కసారిగా నోరు తెరిచాడు రామశాస్త్రి.

"అవునండీ! ఇంతకూ అసలు విషయం మీకు చెప్పనే లేదు కదూ! కలెక్టరుగారు వస్తుండగా మీరు పూర్ణకుంభంతో స్వాగతం పలకాలి. మీ మంత్రాలేవో వుంటాయి కదండీ! అవి చదువుతారన్న మాట! అంతేనండీ. అంతే. అంతా కలిపి ఐదు నిముషాల్లో అయిపోయిద్ది" అన్నాడు అదేమంత పెద్ద విషయం కానట్లు ప్రొడక్షన్ మేనేజర్.


"నాకిలాంటివి అలవాటు లేవు. నేను వెళ్ళిపోతాను. నేనీ వేషాలెయ్యలేను. ఏదో పూజ గామాల్ను అనుకుని వచ్చాను. అసలు మా నాన్నగారికి పూజ అని చెప్పలేదా? ఈ వేషం అంటే పంపేవారే కాదు. ఏద్హో శుక్రవారం పూజలా, షూటింగ్ ఆరంభంలో పూజ ఉంటుందేమో చేసి పోదామని వచ్చాను. అసలే మేం ఊరి ప్రయాణం మీద ఉన్నాం. త్వరగా వెళ్ళిపోవాలి" అంటూ కుర్చీలోంచి లేచాడు రామశాస్త్రి.

ఎప్పుడూ ఇలాంటి సీన్సులో నటించే మా పంతులుగారు అర్జెంటుగా ఏదో పని మీద ఊరెళ్ళారు. వేరే ఎవరూ దొరక్క, మాకు తెలీక మిమ్మల్ని పిలుచుకొచ్చాం. మీ నాన్నగార్కి నేను అదీ చెప్పలేదు. ఇదీ చెప్పలేదు. ఓ గంటలో పంపిస్తామండీ అంటూ చెప్పాను. ఆయన కూడా పూజ అనుకునే పంపించారు. క్షమించాలి. మా ప్రొడ్యూసర్‌గారికి కోపం వస్తుంది. నన్ను నానా చీవాట్లు పెడతారు. ఏదో చిన్నవారే కదా! ఒప్పుకోకపోతారా అని తీసుకువచ్చాను. ఏమనుకోవద్దు" కాళ్ళా వేళ్ళా పడసాగాడు ప్రొడక్షన్ మేనేజర్.

"అలవాటు లేని ఔపోసన అంటే ఇదే! నా వల్ల కాదు. దయచేసి నన్నొదలండి" అంటూ కుర్చీలోంచి లేచి ఇవతలకు వచ్చాడు రామశాస్త్రి వెళ్ళిపోయే ప్రయత్నంలో.

"సాధారణంగా జూనియర్ ఆర్టిస్టుకు మేము ఐదు వందల రూపాయలు ఇస్తుంటాం. మీతోనే మా అవసరం కనుక మీ మంత్రాలకుగాను మరో ఐదు వందల రూపాయలు కలిపి మొత్తం వెయ్యి రూపాయలు మీకిచ్చి మిమ్మల్ని ఇంటిదగ్గర దించుతాం. కాదనకండి. అరె చూస్తాంవేంరా వెంకటప్పయ్య. అయ్యగారికి మేకప్ ఏసేసెయ్" అంటూ శాస్త్రిని తిరిగి తీసుకెళ్ళి బలవంతంగా కుర్చీలో కూర్చోబెట్టాడు. శాస్త్రికి కూడా ఎటూ పాలుపోలేదు. అంతగా బ్రతిమాలుతుంటే కాదనడం మానవత్వం అనిపించుకోదనిపించింది. అంతే కాకుండా ఓ గంట పనికి వెయ్యి రూపాయల దాకా ఇస్తామంటున్నారు. అసలే ముహూర్తాలూ, మహాలయ పక్షాలూ ఏమీ లేని రోజులు. పైగా ప్రయాణం ఖర్చులకు డబ్బు అవసరం. అయినా ఈ ఒక్కసారే గానీ, ప్రతి సారీ వెయ్యబోయామా! సరే కానీ చేద్దామనిపించింది తనకి. మారుమాట్లాడకుండా కూర్చున్నాడు. అతని పక్కనే ఉన్న మరో కుర్చీలో ఓ పదిహేనేళ్ళ అమ్మాయి కూర్చొనుంది. ఆమెకు మరొకతను మేకప్ వేస్తున్నాడు. అయిదు నిముషాల్లో రామశాస్త్రి ముఖానికి ఎడా పెడా రంగు పులిమి, ఆ తర్వాత నుదుట ఓ పంగనామం గీకి ఇక లెమ్మన్నాడు వెంకటప్పయ్య.

రామశాస్త్రి రంగేసుకుని ఇవతలకు వచ్చిన తరువాత, అక్కడ టిఫిన్ పూర్తి చేసుకుని, అక్కడ





ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. ఆ స్టుడియోలోని చెట్ల కింద ఎవరికి తోచిన విధంగా వాళ్ళు ధూమపానం చేస్తూ, ఏవో కబుర్లతో కాలక్షేపం చేయసాగారు. కలెక్టర్ పాత్రధారి కామేశ్వరరావు కూడా వచ్చి రంగు పూయించుకుని స్టయిల్‌గా సిగరెట్ వెలిగించుకుని బయటకు వెళ్ళాడు.

ముఖానికి రంగు పూయించుకున్న తరువాత ఈ రామశాస్త్రిని పట్టించుకున్నవారెవరూ లేరు. అతను ఆ గ్రీన్ రూమ్‌లోంచి బయటకు వచ్చి, అక్కడే వున్న పంపులోని మంచినీళ్ళు తాగి, అలవాటు చొప్పున ముఖం కడుక్కోబోయాడు. అక్కడే వున్న మరో జూనియర్ ఆర్టిస్టు "ఆఁ... ఆఁ మంచోడివేలే, ఆగాగు రంగు పోద్ది. కడగమాక" అంటూ వారించాడు. ఆ ప్రయత్నం విరమించుకుని ఓ చెట్టు కింద ఉన్న అరుగు మీదకు చేరాడు. అక్కడ చల్లటి వాతావరణానికి కునుకు రాగా ఆ అరుగు మీదనే పడుకున్నాడు. అంతే ఇక ఒళ్ళు తెలియని నిద్ర పట్టింది రామశాస్త్రికి.

* * *

రామశాస్త్రి కళ్ళు తెరిచి చూసే సరికి తన వాచీలో టైం ఒకటిన్నర అయింది. అతనిలో ఆదుర్దా మొదలైంది. దూరంగా టిఫిన్ చేసిన ప్రదేశంలోనే అందరూ భోజనాలు చేస్తున్నారు. ఇంటి దగ్గర ఐదు గంటలకు వ్యాన్లు బయలుదేరుతాయి. ఇక్కడ నుంచి ఇప్పుడు

## ఎన్టీఆర్‌తో రమ్యకృష్ణ

హీరోయిన్‌గా అని భయపడకండి. 'సింహాద్రి'లో సిమ్రాన్ ఎన్టీఆర్‌తో డాన్స్ చేస్తుందని అనుకున్నారు. అయితే సిమ్రాన్‌కు ఎంగేజ్‌మెంట్ అవడంతో ఆమె కొత్త ఆఫర్స్‌ను ఒప్పుకోవడం లేదు. ఇప్పటివరకూ అంగీకరించిన చిత్రాలను త్వరగా పూర్తి చెయ్యాలన్న తొందరలో ఉంది. దీనితో ఆ ఐటమ్ సాంగ్‌లో రమ్యకృష్ణ ఎన్టీఆర్‌తో నటిస్తోంది. 'సింహాద్రి'లో ఎన్టీఆర్ డ్యూయల్ రోల్లో యాక్ట్ చేస్తున్నాడు.

బయలుదేరినా ఇంటికెళ్ళే సరికి నాలుగవుతుంది. అతనికి ఏం చేయాలో తోచలేదు. ఇప్పటికైనా తన పని ఓ అరగంటలో అయిపోతే వెళ్ళొచ్చు. గబగబా ఆ అరుగు మీద నుంచి లేచి ఆ ప్రొడక్షన్ మేనేజర్‌ని గురించి, అటుగా వెళ్తున్న ఓ ఆర్టిస్టును వాకబు చేయగా, ఆయన ఇంటికి వెళ్ళాడనీ, అతని అసిస్టెంట్ వచ్చాడనీ, అతనే ఇప్పుడు అన్ని పనులూ చూస్తున్నాడనీ చెప్పాడు. రామశాస్త్రికి ఏడుపొక్కటే తక్కువ. అదే సమయంలో కలెక్టరు పాత్రధారి కామేశ్వరరావు అక్కడికి వచ్చాడు. ఆయనవైపే దీనంగా చూస్తున్న రామశాస్త్రిని చూడగానే ఆయనకు చాలా సానుభూతి కలిగింది.

"భోంచేస్తారా?" అంటూ అటువైపు చెయ్యి చూపించాడాయన. వద్దన్నట్లు సైగ చేశాడు రామశాస్త్రి.

"పాపం! మీరు ఈ వేషాలకు కొత్త గామాల్లు. ఇంకా మీ షాట్ రాలేదనీ, తీయలేదనీ ఆలోచిస్తున్నారా? అలా ఏమీ అనుకోకండి. అవటానికి నాదీ కలెక్టరు వేషమేగానీ నాదీ చిన్న వేషమే. జూనియర్ ఆర్టిస్టుల బతుకులు ఏం చెప్పమంటారు? ఇక ఆడ ఆర్టిస్టుల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇదేదో గొప్ప వెలుగు అనుకుంటూ వచ్చి చీకట్లో చిక్కుకుపోయారు. బిక్కుబిక్కు మనుకుంటూ బతుకుతున్నారు"

## వాళ్ళిద్దరే కావాలి

బిందాస్ గర్ల్ బిపాసాకు ప్రస్తుత ప్రియుడు జాన్ అబ్రహాం, మాజీ ప్రియుడు డినోమోరియా వీరిద్దరితో కలిసి ఓ సినిమా చెయ్యాలని ఆమె కోరిక. ఎవరైనా నిర్మాతలు బిపాసా వద్దకు ఇద్దరు హీరోల కథను తీసుకొని వస్తే వెంటనే జాన్, డినోల పేర్లను రికమెండ్ చేస్తోందట. ఇలా బిపాసా ఇద్దరితోనూ ఒకేసారి డేటింగ్ చేస్తోంది.

అంటూ నిట్టూర్చాడు కామేశ్వరరావు. ఈయనెవరో కాస్త సానుభూతి పరుడిలా ఉన్నాడనుకున్న రామశాస్త్రి, ఆ కామేశ్వరరావుకు తన పరిస్థితినంతా వివరించాడు. "అయ్యో! అట్లాగా! ఫోన్ నంబర్ ఏమైనా ఉందా? ఫోన్ చేద్దాం మీ ఇంటికి" అన్నాడు కామేశ్వరరావు చాలా బాధ వ్యక్తంచేస్తూ.

"ఫోన్ లేదండీ! నాకంతా అయోమయంగా వుంది. సమయం చాలా తక్కువగా ఉంది" రామశాస్త్రి దీనవదనం అన్నది.

"ముందుగా ఆ పెద్ద ఆర్టిస్టుల సీన్స్ అయితేగానీ మనవి తీయరు. మనిద్దరం ఒకే సీన్‌లో ఉంటాం. అది కాగానే అందరం వెళ్తాం. అందాకా ఇంతే!" నిట్టూర్చాడు కామేశ్వరరావు అక్కణ్ణుంచి మరో పక్కకు వెళ్తూ.

పొద్దున్ననగా ఇంట్లో వాళ్ళమ్మగారు పెట్టిన టిఫిన్ తప్ప మరేం తినలేదాయె. ఆకలి దంచేస్తోంది. ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తిని, ఎలా పడితే అలా ఉండే అలవాట్లు లేని వాడు. ఆ ప్రదేశానికి ఎదురుగా ఉన్న బడ్డీ కొట్టులో వేలాడుతున్న అరటిగెల కనిపించింది. తన దగ్గరున్న చిల్లర నోట్లు ఓ పాతిక రూపాయల దాకా ఉన్నాయి. అక్కడికి వెళ్ళి ఆరు అరటిపళ్ళు కొనుక్కుని వచ్చి తిన్న తర్వాత తిరిగి పంపు దగ్గర నీళ్ళు తాగాడు.

సుమారుగా నాలుగు గంటలు అవుతుండగా ప్రొడక్షన్ అసిస్టెంట్ పరుగున ఇతని దగ్గరకు వచ్చి "జూనియర్స్ అందరూ అక్కడ ఉంటే మీరొక్కరూ ఇక్కడ కూర్చున్నారా? మీ కోసం




వెతుకులాటయింది. మీ సీన్ రెడీ అయింది రండి. ఒక సారి ఆ మేకప్‌మాన్ దగ్గరకు వెళ్ళి ముఖం టచ్ చేయించుకోండి. వెంటనే చప్పున ఐదు నిముషాల్లో అదుగో ఆ కనబడే బిల్డింగ్ గేటు దగ్గరకొచ్చి నిల్చోండి. మీ కాస్ట్యూమ్స్ ఏమీ చెప్పలేదా? సరే మీరు కొత్త కామోసు. అవి నేను తీసుకొస్తాలెండి. అంతా వింతగా వుంది కదూ. ఐదు నిముషాల్లో అంతా అయిపోతుంది. పదండి.... పదండి..." అంటూ తెగ తొందర చేశాడు.

అప్పటికైనా దేవుడు కరుణించినందుకు సంతోషిస్తూ ఆ క్షణం నుంచీ వాళ్ళు ఎలా చెబితే అలా నడుచుకుని ఆ షాట్ బాగా వచ్చేందుకు తోడ్పడ్డాడు రామశాస్త్రి. అయితే, మిగతా ఆర్టిస్టుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఐదు నిముషాల షాట్ గంటంపావు పట్టింది. గండం గడిచి పిండం బయట పడినట్లయింది రామశాస్త్రికి.

పని అయిపోయిన మిగతా జూనియర్ ఆర్టిస్టుల లాగానే ఇతను కూడా గబగబా ముఖం శుభ్రం చేసుకుని హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్న ప్రొడక్షన్ అసిస్టెంట్‌ను ఆపి "నాకు వెయ్యి రూపాయలిచ్చి, కారులో ఇంటి దగ్గర దించుతామన్నారు. అదేదో త్వరగా కానివ్వండి, నేను వెళ్ళాలి. ఇప్పటికే ఆలస్యం అయింది" అని చెప్పాడు రామశాస్త్రి.

"వార్నీ! నువ్వేసిన ఈ చిన్న వేషానికి వెయ్యి రూపాయలా? ఎవడ్రా ఇచ్చేది? అడగడానికైనా బుద్ధుండక్కర్లా! మూడు గంటలు పట్టే వ్రతం చేయిస్తేనే మూడొందలన్నా ఇవ్వరు. అలాంటిది మూడు నిముషాల షాటుకు వెయ్యి రూపాయలా?" ఆగకుండా వెళ్తూనే అన్నాడు ఆ

## పురుషులకూ మెనోపాజ్!



మెనోపాజ్ కేవలం స్త్రీలకు మాత్రమే సంబంధించినదని భావిస్తుంటే అది పొరపాటు. పురుషులు కూడా స్త్రీల మాదిరిగా మెనోపాజ్‌కు గురవుతారు. ఆకలి లేకపోవడం, అలసటగా అనిపించడం, సెక్స్ పట్ల విముఖత, విపరీతమైన చెమటలు పట్టడం, ఈ లక్షణాలు స్త్రీలకు ఉన్నట్లే యాభై ఏళ్ళు దాటిన పురుషుల్లో కూడా కనిపిస్తాయని వైద్యులు అంటున్నారు. కొందరు శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని అంగీ కరించకపోయినా మెనోపాజ్ అనేది ఒకరకమైన ప్రోటీన్ లోపం వల్ల కలుగులుతుందని, దీని స్థాయిని నియంత్రణలో ఉంచుకొనగలిగి నట్లయితే మెనోపాజ్‌ను దూరంగా తరిమికొట్టడం ఏమంత కష్టమైన పని కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

అసిస్టెంట్.

ఈ రామశాస్త్రి కూడా అతని వెంటే పరుగెడుతూ "ఇది నేనన్న మాట కాదు. మీ మేనేజర్ గారే అన్నారు" అన్నాడు.

ఇతన్ని చేత్తో పక్కకు తోస్తూ "అయితే, ఆయనన్నడిగి తీసుకో!" అన్నాడు ఆ అసిస్టెంట్.

"ఎప్పుడొస్తారు?" ఆశగా అడిగాడు రామశాస్త్రి.

"ఇంకేమొస్తారు?" అన్నాడు అసిస్టెంట్.

"ఎంతో కొంత మీరివ్వచ్చుగా!"

"నన్నిమ్మని చెప్పలేదు".

"డబ్బివ్వకపోతే మానే. నన్ను కారులో ఇంటి దగ్గరన్నా దిగబెట్టండి. అక్కడ అందరూ నా కోసం ఎదురు చూస్తుంటారు. అసలే ఊరి ప్రయాణంలో ఉన్నాం" ఆందోళనగా అన్నాడు.


"బాగుంది. హీరోయిన్ కారు రిపేరైందనుకుంటే, తిరిగి ఆగిపోయింది. ఆమెనెట్లా పంపించాలా అని చూస్తున్నాం. ఇక్కడ ఆటోలు కూడా దొరికి చావవ్. ఆటో తేవడానికి వెళ్ళిన మనిషి ఇంతవరకు పత్తా లేడు. ఆ టెన్షన్‌లో మేముంటే మధ్యలో నీ గోలేంటి వదులు" అంటూ చెయ్యి విదిలించుకుంటూ ముందుకెళ్ళాడు ఆ అసిస్టెంట్.

తమ పని అయ్యేంత వరకూ, తనను మీరూ మీరూ అంటూ బహువచనంలో ఎంతో గౌరవంగా సంబోధిస్తూ వచ్చిన వ్యక్తి, పని కాగానే నువ్వు నువ్వు అనడమే కాకుండా, అసలు పట్టించుకోనందుకు ఆశ్చర్యపోయాడు రామశాస్త్రి. అసలు వాడు మనిషా, పశువా అనిపించిందతనికి. కలెక్టరు వేషధారి కామేశ్వరరావు ఇంతలో అక్కడికి రాగా, ఆయనకు జరిగిందంతా చెప్పాడు.

"మీరు కొత్త గనుక మీకలా అనిపించి వుండవచ్చు, ఇలాంటివన్నీ ఎన్నో అయ్యాక ఏదో ఇప్పుడిలా బతుకుతున్నాం" అన్నాడాయన. ఆయన మాటలు విన్న రామశాస్త్రికి ఏం బతుకుర్రా బాబూ అనిపించింది.

"ఇంతకూ మీరు అనవసరంగా ఇక్కడ ఇరుక్కుపోయారు. అయిందేదో అయింది. కంగారు పడకండి. జూనియర్స్‌ను ఎక్కించుకెళ్ళడానికి ఓ వ్యాన్ వస్తుంది. అదీ ప్రత్యేకంగా కాదు గానీ, వంటపాత్రలూ, కాస్ట్యూమ్స్, వగైరాలతో పాటు ఖాళీ ఉంటే అందులో మనల్ని కూడా తోస్తారు. ఎలాగోలా మాతో పాటు అందులో ఎక్కారంటే వడపళని దాకా చేరుస్తాం. అక్కడ ఆటో స్టాండ్ నుంచి ఆటోలో మీ ఇంటికి వెళుదురు గాని. ఇక అంతకంటే మార్గం లేదు" అంటూ ధైర్యం చెప్పాడాయన.

దాదాపుగా మరో రెండు గంటలు గడిచాక ఆ వ్యాన్ వచ్చింది. ఇరవై మంది పట్టే ఆ వ్యానులో ఆడా మగా భేదం లేకుండా ఒకళ్ళ ఒళ్ళో ఒకళ్ళుగా ముప్పయి మంది దాకా కూర్చున్నారు.





## 'రేప్' చేసిన రాధిక

జన్మతః తమిళ స్త్రీ అయిన రాధిక తెలుగులోనే ఎక్కువ చిత్రాలను నటించింది. చిరంజీవితోనే దాదాపు 28 చిత్రాలు చేసింది. ప్రస్తుతం తెలుగులో జగపతి బాబు హీరోగా 'ధమ్' అనే చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల ఆమె హైదరాబాద్‌లో విలేఖర్లకు తెలుగు నేర్చుకున్న వైనం గురించి వివరించింది. 'తమిళంలో నటిస్తుండగానే తెలుగులో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి. అయితే నాకు ఒక్కముక్క తెలుగు రాదు. యూనిట్ వాళ్ళు రేపు షూటింగ్ ఉంది అని చెబితే ఈ సినిమాలో రేప్ సీన్ లేదు కదా అని అడుగుతుంటే వాళ్ళు ఇబ్బంది పడేవారు. అప్పుడు రేపు అంటే అర్థం తెలుసుకొని నేను ఇబ్బందిపడ్డా. అలా ఆర్నెల్లల్లో తెలుగు నేర్చుకున్నాను.

పాపం రామశాస్త్రికి కూర్చునేందుకు చోటు లేక వ్యాను తలుపు వేశాక ఆ తలుపుకు ఆనుకుని నిల్చున్నాడు. వంటపాత్రల్ని వగైరాలను ఎక్కించేందుకు మరో గంట పట్టింది. ఆ తరువాత ప్రొడక్షన్ వాళ్ళకూ, కాస్ట్యూమ్స్ వాళ్ళకూ చిన్న సైజు ఘర్షణ మొదలైంది. వాళ్ళకివ్వాల్సిన డబ్బుల్లో ఏవో కొద్దిపాటి పొరపాట్లు, ట్రిక్కులూ జరిగినందున వాళ్ళ మధ్య అసభ్య పదజాలం కూడా దొర్లింది. ఆ పైకం తరువాత సర్దుబాటు చేస్తామనడం వలన ఆ గొడవ సద్దుమణిగింది. వ్యాను దిగాలనుకున్నవాళ్ళంతా ఆ ప్రయత్నం విరమించుకున్నారు. వ్యాను డ్రైవర్ బయట గాలి పీల్చుకుని, ఓ సిగరెట్టు దమ్ము లాగి, కాస్సేపు అక్కడో ఆడ జూనియర్‌తో అసభ్య సరస ప్రసంగాన్ని పూర్తి చేసుకుని వ్యాను ఎక్కాడు. మొత్తంమీద వ్యాను కదిలింది.

కామేశ్వరరావు వ్యానులో వాళ్ళందరకూ రామశాస్త్రి విషయం చెప్పాడు. వాళ్ళందరికీ చాలా జాలేసింది.

"ఈ మాట ఇందాకనే చెప్పకపోయారా? ఆ నా కొడుకుని అక్కడే నమిలేసే వాళ్ళం" ఉద్రేకంగా ఒకరిద్దరన్నారు.

"ఏమంటే ఏముంది, సంస్కారంలేని మనుషులు. సిగ్గూ ఎగ్గూ లేని జన్మలు. జనాభా లెక్కలకు తక్కువవుతారని పుట్టిన వెధవలు". ఇంకెవరో చాలా ఘాటుగా మొదలెట్టారు.

"జూనియర్స్ అంటనే 'జూ'లో జంతువులని అర్థం. వాళ్ళు పెట్టినప్పుడు తినాలి. అదీ కడుపు నిండా కాదు. వాళ్ళాడమన్నట్లల్లా ఆడాలి. మన తెలివితేటల్ని మటుకు మన దగ్గరే ఉంచుకోవాలి. మనం ఎన్నాళ్ళయినా ఎదగకూడదు. ఎదవ బుద్ధులు. ఎదవ బుద్ధులైనా గాని" మరికొందరి ఈసడింపు వ్యాఖ్యలు. వీటి మధ్యలో వ్యాను వేగం పుంజుకుంది.

సమయానికి తగిన ఆహారం తీసుకోనందున నీరసించి- పడిపోయేట్లున్న రామశాస్త్రిని చూసి ఒకతను లేచి కూర్చోమన్నాడు. మిగతా వాళ్ళు ఉన్నంతలో ఉక్కిరిబిక్కిరి అవుతూ కూర్చున్నారు. అందరూ కలిసి కొంత పైకం పోగుచేసి అతనికి ఇవ్వబోయారు. "అవసరం లేదు. ఆ డబ్బు విషయం మా నాన్నగారు తర్వాత కనుక్కుంటారు" అన్నాడు రామశాస్త్రి.

"అవన్నీ తరువాత విషయాలు. ముందు జాగ్రత్తగా ఆటోలో ఇల్లు చేరడానికి" అంటూ బలవంతంగా ఓ వంద రూపాయలు చిల్లర నోట్లు అతని చేతిలో ఉంచారు మానవతా దృష్టితో.

ఓ గంట ప్రయాణం తరువాత వడపళని దగ్గర వ్యాను దిగాడు. వాళ్ళందరి వైపూ కృతజ్ఞతగా చూసి నమస్కరించాడు వాళ్ళల్లోని దైవతాన్ని స్మరిస్తూ.

ఎలాగోలా మరో అరగంట తర్వాత ఆటోలో ఇల్లు చేరాడు. మిగతా వాళ్ళంతా యాత్రకు వెళ్ళిపోయారు. ఈ రామశాస్త్రి గురించి, పురుషోత్తమశాస్త్రి కుటుంబం మాత్రం ఆగిపోయింది. ఇతని రాక కోసం ఆదుర్దాగా ఎదురుచూస్తూ. విషయం అర్థం కాక అందరూ విరుచుకుపడ్డారు అతని మీద. జరిగింది విన్నాక అందరూ చాలా విచారించార్రు.

"పస్తులున్నా ఫరవాలేదుకానీ, మానవత్వం, మంచితనం లేని మనుషుల మధ్యకు వెళ్ళి మసలడం, పూజలు చేయించడం మానుకోవాలని ఆ తండ్రీ కొడుకులు ఇద్దరూ నిర్ణయించుకున్నారు. వాళ్ళింట్లో వెలుగుతున్న అగ్నిహోత్రం సాక్షిగా" అని అనుకుంటే పొరపాటే.

అటువంటి అల్ప బుద్ధులనూ, సంస్కార హీనులనూ, జీవితాంతం స్వార్థమే పరమార్థం అనుకునే అన్ని రకాల వాళ్ళనూ మార్చగలిగే శక్తినిచ్చే పూజ ఏదైనా ఉంటే సెలవివ్వు దేవుడా, అన్ని వేళలా అదే చేసుకుంటుంటాం అనుకున్నారు. అందరిలోనూ మానవత్వాన్ని, దైవత్వంలా చూడాలని ఆశించే పురుషోత్తమశాస్త్రి, రామశాస్త్రి. నిజంగా అటువంటి పూజ అంటూ ఒకటుందా? ఉంటే బాగుంటుంది కదూ! అప్పుడు అందరం మనుషులుగా బతకొచ్చు. ❃

